# సెయింట్ ఆన్స్‌లో ముగిసిన వర్క్ షాప్



సైంటిస్ట్ ఖాసీకి మెమొంటో అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

వేటపాలెం: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీటెక్.. ఈసీఈ విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న స్కాడా వర్క్‌షాపు మంగళవారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు. ప్రిన్సిపాల్ పి. రవికుమార్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీపై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. హైదరాబాద్‌కి రీసెర్చ్ టెక్నాలజీకి చెందిన సీనియర్ సైంటిస్ట్ ఎస్‌కే ఖాసీ మాట్లాడుతూ స్కాడా నేడు పరిశ్రమలకు ఎంతో ఉపయోగకారిగా ఉందన్నారు. ప్రయోగశాల్లో స్కాడాపై ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు, ఈసీఈ విభాగపతి కె. జగదీష్‌బాబు, యు. జయరామ్ పాల్గొన్నారు.

సాక్షి ప్రకాశం
Wed, 10 February 2016
epaper.sakshi.com/c/8528247